

కమలాపూర్‌లో ఓటు వేసేందుకు బారులు తీరిన ఓటర్లు



శనిగరం పోలింగ్ కేంద్రంలో ఓటింగ్ సరళి తెలుసుకుంటున్న బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కౌశిక్‌రెడ్డి

# ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

- **పంగిడిపల్లిలో అధికారుల తప్పిదంతో ఈవీఎం మొరాయింపు**
- **గంటపాటు నిలిచిన పోలింగ్**
- **ఉప్పల్ లో పోలింగ్ సమయం ముగిసినా బారులు తీరిన ఓటర్లు**



పంగిడిపల్లిలో ఈవీఎం రిపేర్ చేస్తున్న పోలింగ్ అధికారులు

కమలాపూర్, నవంబర్ 30: మండలంలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. గురువారం జరిగిన అసెంబ్లీ పోలింగ్ ఉదయం ప్రారంభమైనప్పటి నుంచి ప్రజలు ఓటుహక్కు వినియోగించుకునేందుకు బారులు తీరారు. ఎన్నికల అధికారులు ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తాగునీటి వసతి కల్పించడంతో ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారు. పంగిడిపల్లిలో 259 పోలింగ్ కేంద్రంలో అధికారుల తప్పిదంతో ఈవీఎం మిషన్ కిందపడి మొరాయించింది. ఈవీఎం మొరాయింపుతో గంటపాటు పోలింగ్ నిలిచిపోవడంతో ఓటర్లు ఓటుహక్కును వినియోగించుకునేందుకు అక్కడే వేచి ఉన్నారు. సాయంత్రం 4.21 గంటలకు అధికారులు ఈవీఎం ఏర్పాటు చేయడంతో పోలింగ్ పునఃప్రారంభం కావడంతో ఓటర్లు ఓటు వేశారు. ఉప్పల్‌లో 295 పోలింగ్ కేంద్రంలో ఎన్నికల సమయం ముగిసినా ఓటర్లు బారులు తీరడంతో ఓటు హక్కు వినియోగించుకునేందుకు అధికారులు అనుమతి ఇచ్చారు. బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి వెంట రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, రంజిత్‌రెడ్డి, ప్రదీప్‌రెడ్డి, కృష్ణమూర్తి ఉన్నారు.

**భారీ మెజార్టీతో గెలుస్తాం: కౌశిక్‌రెడ్డి**

హుజూరాబాద్ నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ భారీ మెజార్టీతో గెలువబోతుందని అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. తన స్వగ్రామమైన వీణవంకలో కుటుంబ సభ్యులతో కలిసి ఆయన ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కమలాపూర్ మండలంలో స్థానిక ఎమ్మెల్యే ఈటలపై బీఆర్‌ఎస్ లీడ్ ఖాయమన్నారు. నియోజకవర్గంలో ఎవరూ ఊహించని విధంగా బీఆర్‌ఎస్‌కు మెజార్టీ వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.



ఉప్పల్‌లో పోలింగ్ కేంద్రంలో సాయంత్రం ఓటు వేసేందుకు బారులు తీరిన ఓటర్లు

# వెబ్ కాస్టింగ్ ద్వారా ఓటింగ్ ప్రక్రియ పరిశీలన



లైవ్ వెబ్‌కాస్టింగ్ ద్వారా ఎన్నికల ప్రక్రియను పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రావీణ్య, ఎన్నికల పరిశీలకులు షణ్ముగరాజన్, రాజేశ్‌కుమార్

ఖిలావరంగల్, నవంబర్ 30: జిల్లాలో ఎన్నికల ఓటింగ్ ప్రక్రియను గురువారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పీ ప్రావీణ్య వెబ్ కాస్టింగ్ ద్వారా పరిశీలించారు. వరంగల్ తూర్పు, నర్సంపేట, వర్ధన్నపేట నియోజకవర్గాల్లో పోలింగ్ కేంద్రాలను కేంద్ర ఎన్నికల సాధారణ పరిశీలకుడు షణ్ముగరాజన్, పోలీసుల పరిశీలకుడు రాజేశ్‌కుమార్‌తో కలిసి కలెక్టర్ లైవ్‌వెబ్ కాస్టింగ్ ద్వారా వీక్షించారు. అతి సమస్యాత్మక కేంద్రాలపై నిఘా పెట్టి అక్కడున్న సిబ్బందికి పలు సూచనలు, సలహాలు చేశారు. ఎన్నికలు ముగిసే వరకూ అప్రమత్తంగా ఉండాలని అధికారులు, సిబ్బందికి సూచించారు.

# స్ట్రాంగ్ రూంలకు చేరిన ఎన్నికల సామగ్రి



ఎన్నికల సామగ్రిని అప్పగిస్తున్న ఆర్వోలు

కాశీబుగ్గ, నవంబర్ 30: వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో గురువారం రాత్రి అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు వినియోగించిన ఈవీఎంలు, ఎన్నికల సామగ్రిని సంబంధిత పోలింగ్ సిబ్బంది చేర్చారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారులు ఈవీఎంలను అధికారుల నుంచి స్వాధీనం చేసుకొని స్ట్రాంగ్ రూంలకు తరలించారు. పోలింగ్ ఆర్వోలు ఈవీఎంలు, వీవీప్యాట్స్‌ను స్ట్రాంగ్‌రూంల్లో( గోదాం) భద్రపరిచారు. పత్తి యార్డులో వరంగల్ తూర్పు, అపరాల యార్డులో వర్ధన్నపేట నియోజకవర్గ ఎన్నికల సామగ్రిని అధికారులు స్వాధీనం చేసుకొని స్ట్రాంగ్ రూంలకు భారీ బందోబస్తు నడుమ తరలించారు. వరంగల్‌తూర్పు, వర్ధన్నపేట నియోజకవర్గాల పరిధి 791 పోలింగ్ కేంద్రాల్లోని ఈవీఎంలను ఉపయోగించినట్లు తెలిపారు. ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌కు అదనపు భద్రతా సిబ్బంది తమ ఆధీనంలోకి తీసుకొని బందోబస్తు నిర్వహించారు.

# 14 గ్రామాలు.. 23 పోలింగ్ బూత్‌లు



వేలేరులోని పోలింగ్ కేంద్రాన్ని సందర్శిస్తున్న బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి

వేలేరు, నవంబర్ 30: మండలవ్యాప్తంగా గురువారం పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మండలంలోని 14 గ్రామాల్లో 12 గ్రామాలు స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ పరిధిలో ఉండగా, ఎర్రబెల్లి, కన్నారం మాత్రం హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలో ఉన్నాయి. అధికారులు స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ పరిధిలోని 12 గ్రామాలకు సంబంధించి 18 బూత్‌లు, హుస్నాబాద్ నియోజకవర్గం పరిధిలోని రెండు గ్రామాల్లో ఐదు బూత్‌లను ఏర్పాటు చేశారు. మొత్తం 23 బూత్‌ల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. పోలింగ్ కేంద్రాల వద్ద కేంద్ర బలగాల పహారాలో అధికారులు పోలింగ్ నిర్వహించారు. బీజేపీ అభ్యర్థి డాక్టర్ గుండె విజయ రామరావు కమ్మరిపేటలోని 17వ బూత్‌లో ఓటు వేశారు. వేలేరు, పీచర పోలింగ్ కేంద్రాలను బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి సందర్శించారు. మల్లికుదుర్లలో ఇద్దరు కవలలు తొలిసారి ఓటు హక్కు వినియోగించుకున్నారు.

**ధర్మసాగర్ మండలంలో..**

ధర్మసాగర్: మండలంలోని పెద్దపెండ్యాల, నారాయణగిరి, ధర్మసాగర్‌లో ఓటర్లు 5 గంటల వరకు పోలింగ్ బూత్‌లో చేరారు. పోలింగ్ బూత్‌ల వద్ద ఉన్న ఓటర్లు సాయంత్రం 6 గంటల వరకు ఓటు వేశారు. ఉదయం 8 గంటల నుంచి పోలింగ్‌కేంద్రాలకు ఓటర్లు అధిక సంఖ్యలో తరలివచ్చారు. నారాయణగిరిలో అత్యధికంగా ఓటు వేశారు. బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి ధర్మసాగర్, నారాయణగిరిలోని పోలింగ్ బూత్‌లను సందర్శించారు. ఓటర్లు పోలింగ్‌కు సహకరించాలని కోరారు.



మల్లికుదుర్లలో తొలిసారి ఓటు వేసిన కవలలు కావ్య, కావేరి



పోలింగ్ కేంద్రానికి భారీగా తరలివచ్చిన మహిళలు

# ఎల్కతుర్తిలో 86.76 పోలింగ్

- **పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన సతీశ్‌కుమార్**
- **ఓటింగ్ సరళిపై ఆరా**




ఎల్కతుర్తి: ఓటర్లతో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి సతీశ్‌కుమార్

ఎల్కతుర్తి, నవంబర్ 30: మండలవ్యాప్తంగా గురువారం పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం వరకు మందకొడిగా సాగింది. మధ్యాహ్నం తర్వాత పోలింగ్ శాతం పెరిగింది. మండలవ్యాప్తంగా 30,543 మంది ఓటర్లు ఉండగా, పురుషులు 15179 మంది, మహిళలు 15364 మంది ఉన్నారు. 39 పోలింగ్ స్టేషన్లలో 86.76 శాతం పోలింగ్ నమోదైనట్లు తహసీల్దార్ జగత్‌సింగ్ తెలిపారు. ఎల్కతుర్తిలోని 296 పోలింగ్ బూత్‌లో ఈవీఎం అరగంట మొరాయించడంతో ఓటర్లు ఇబ్బంది పడ్డారు. అధికారులు సరిచేయడంతో తిరిగి ప్రారంభమైంది. ఎల్కతుర్తి పోలింగ్ స్టేషన్‌ను బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ సందర్శించి ఓటింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు. కాజీపేట ఏసీపీతోపాటు ఇద్దరు సీఐలు, 10 మంది ఎస్సైలు, 150 మంది వరకు బీఎస్‌ఎఫ్, ఇతర విభాగాల సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

**భీమదేవరపల్లిలో..**

భీమదేవరపల్లి: మండలంలోని అన్ని గ్రామాల్లో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మండలంలోని 22 గ్రామాల పరిధిలో 25 పోలింగ్ కేంద్రాలు, 46 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేసినట్లు అసిస్టెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకటభాస్కర్ తెలిపారు. 37,616 ఓటర్లు ఉన్నారని తెలిపారు. ముల్కనూరులో జడ్పీచైర్మన్ మారపల్లి సుధీర్‌కుమార్ ఓటు హక్కు వినియోగించుకున్నారు.



భీమదేవరపల్లి: ముస్తాఫాపూర్‌లో ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రం వద్ద క్యూ కట్టిన ఓటర్లు

**IN THE COURT OF THE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT HANUMAKONDA**

**O.S. No. 2690 of 2022**

Between:
Union Bank of India, Hanumakonda,
H.No. 2-10-796, Kanakadurga Colony,
Hanumakonda, Warangal.
Rep. by its Branch Manager ...Plaintiff
AND
Masampally Anitha ...Defendant

**NOTICE**

To:
**Masampally Anitha, W/o. Rajender, Age: 42 years, Occu: Business, R/o. H.No. 2-10-504/2, Teachers colony, Phase-I, Waddepally, Hanamkonda, Warangal.**

Please take notice that the above named plaintiff had filed the above suit filed suit for recovery of money plaint presented filed U/s. 26 R/W order VII Rule 1 of C.P.C against the defendant the above suit filed for recovery of money you are the defendant the said suit are stands posted on 04-12-2023 for your appearance before the above said Hon'ble court at 10-30 a.m. either in person or through an advocate, failing which the matter will be declared ex-parte.

// BY ORDER OF THE HON'BLE COURT //
Date: 29-11-2023

Sd/- **Y. SREE RAGHAVA RAO,**
Advocate, # Flat No. 491, 11-12-491,
"O" City Laxmipuram, (Old A.J. Mills Colony)
Warangal District. Cell: 98490 79560.

**PUBLIC NOTICE**

Under the instructions of my client M/s. Shriram Finance Limited, **PARKAL Branch**. I issue the following notice to general public. My client intends to grant loan to **GUVVA RAJITHA, W/O. RAVINDER,** Resident of H.No. 3-62, Laxmipuram, Mandal Parkal by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes. Mortgages. Sale Agreements Court Attachments. Court Disputes ect., shall be informed to the address mentioned below in writing within 05 Days days from the date of this notice. Otherwise, later objections not bind my client in this regard.

**SCHEDULE OF THE PROPERTY**

హనుమకొండ జిల్లా, మండలం: పరకాల, మండల ప్రజా పరిషత్ పరకాల, జిల్లా ప్రజా పరిషత్ హనుమకొండ, రిజిస్ట్రేషన్ జిల్లా హనుమకొండ, ఉపజిల్లా పరకాల ఏరియాకు చెందిన మా.జే. లక్ష్మిపురం గ్రామ పంచాయితీ, వార్డు నెం. 3 లోగా గిఫ్టుగా ఇచ్చిన ఇల్లు, ఇంటి నెం. 3–62 ఆరుగదుల ఏ.సి.సి. రేకుల ఇల్లు, ఇంటిలోని కరెంటు, నల్లా మరియు ఇంటికి సంబంధించిన కాళీ స్థలంతో యుక్తంగా మొత్తం విస్తీర్ణం: 208.25 చ.గ.లు లేక 174.11 చ.మీ.లు హద్దులు: ఉత్తరం: జి.పి.రోడ్డు, దక్షిణం: ఆముదాలపెల్లి చిన్న రాజయ్య గారి ఇల్లు, తూర్పు: ఆముదాలపెల్లి చిన్న రాజయ్య గారి ఖాళీ స్థలం, పడమర: ఆముదాలపెల్లి రవీందర్ గారి ఇల్లు, ఇంటి నెం. 3–63.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES, H.No. 1-8-489, Haritha Residency,
Balasamudram, HNK, Warangal. Cell: 9849365117